www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 236 | మంగళవారం | 11 ఫిబ్రవరి, 2025



## పెండ్లికి సాయం చేస్తానని..

యువతిపై ఆటో డ్రైవర్ లైంగిక దాడి
జూబ్లీహిల్స్‌ఠాణాలో కేసు నమోదు

02

# అర్చకుడిపై దాడి నిందితుడి అరెస్ట్

### మరో ఐదుగురు నిందితులు సైతం..

పరారీలో మరికొందరు.. అర్చకుడికి బండి, కేటీఆర్‌పరామర్శ



**ప్రజానావ, హైదరాబాద్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై 20 మందితో కలిసి దాడి చేసిన వీర రాఘవ రెడ్డిని ఆదివారం అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే మిగిలిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో రాఘవ రెడ్డి అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయి. వీరరాఘవరెడ్డిపై 2015లో అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. రామరాజ్యం

మిగతా 2 లో

# రంగరాజన్‌కు రేవంత్ పరామర్శ

- దాడికి పాల్పడ్డ వారిపై చర్యలకు ఆదేశం
- ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీసీపీ



02

## ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి

## మరోమారు పడిపోయిన రూపాయి విలువ

ట్రంప్ సుంకాల కొరడాతో మార్కెట్లో ఒడిదుడుకులు

04



04

## పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

సుమారుగా 30 షాపులు దగ్ధం



# పరీక్షలే సర్వస్వం కాదు

### మనం రోబోలం కూడా కాదు

- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షా పే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు

మిగతా 2 లో

## కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు?

ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ టీపీసీసీ మహేశ్ కుమార్



03

# ఇంకెంత టైం కావాలి



- 10 నెలల సమయం సరిపోలేదా?
- ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణపై సుప్రీం ఆగ్రహం
- మరింత సమయం కావాలని కోరిన అసెంబ్లీ కార్యదర్శి
- మరోమారు 18కి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి,

మిగతా 2 లో

## ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

రాజేంద్రనగర్‌లో రెండు హోటళ్లలో అపరిశుభ్రత
కాలం చెల్లిన పదార్థాలతో వంటకాలు

సోమవారం హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. రాజేంద్రనగర్‌లోని ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్‌లో నిబంధనలు పాటించట్లేదని గుర్తించారు.



02




# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతుల భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బీఆర్ఎస్ రైతు నిరసన సభలో కేటీఆర్

03

## బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్

- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలిందే
- అప్పటివరకు మా పోరాటం ఆగదు: కవిత



03

# కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

- ఘనంగా స్వాగతించిన సీఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది



02



03

## ఎన్నికలకు ముందు కూతలు అధికారంలోకి రాగానే కోతలు

అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్ : హరీష్ రావు

# యువతిపై ఆటోడ్రైవర్ లైంగిక దాడి



**ప్రజానావ,హైదరాబాద్:** పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# కుంభమేళాకు రాష్ట్రపతి హాజరు



**ప్రయాగరాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్మ.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

# రంగరాజన్‌కు సిఎం రేవంత్ పరామర్శ

**దాడికి పాల్పడ్డ వారిపై చర్యలకు ఆదేశం**
**ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్**
**వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్**

**ప్రజానావ, హైదరాబాద్:** మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 'ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారని డీసీపీ వివరించారు. '2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశాడు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం' అని డీసీపీ తెలిపారు.

# ఇంకెంత టైం కావాలి



మొదటి పేజీ తరువాయి

ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరఫు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

# పరీక్షలే సర్వస్వం కాదు..



మొదటి పేజీ తరువాయి

చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంక్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ఉద్దేశం.

# అర్చకుడి రంగరాజన్ దాడి కేసులో వీరరాఘవరెడ్డి అరెస్ట్

**ప్రజానావ, హైదరాబాద్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై 20 మందితో కలిసి దాడి చేసిన వీర రాఘవ రెడ్డిని ఆదివారం అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే మిగిలిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో రాఘవ రెడ్డి అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయి. వీరరాఘవరెడ్డిపై 2015లో అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. రామరాజ్యం పేరుతో తనకు ప్రత్యేక చట్టం ఉందని యూట్యూబ్ ద్వారా ప్రచారం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. దీంతో వీరరాఘవరెడ్డి వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆయనపై 2 రోజుల కింద దాడి జరగ్గా.. ఆదివారం తన తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా పలు అనుమానాలను సృష్టిస్తుందని పలువురు చెబుతున్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే శిక్షించాలని పలువురు తెలిపారు.

## రంగరాజన్‌కు బండి సంజయ్ పరామర్శ

రంగరాజన్‌పై దాడిని కేంద్ర హోమ్‌శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించినట్లు వెల్లడించారు. అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ట్వీట్ చేశారు. దాడి జరిగిన తీరుపై ఆరా తీశారు. ఎంతో పేరొందిన చిలుకూరి ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడిని హిందూ సంఘాలు, తెలంగాణ ప్రజలు ఖండించారు. అదేవిధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయ నాయకులు సైతం ఖండిస్తున్నారు. నిందితులను ఎంతటి వారైనా సరే శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## దాడి చేయడానికి కారణమేంటి..?



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. 20 మంది ఇంటికి వెళ్లి బెదిరించి దాడి చేసినప్పటికి 2రోజుల వరకు వార్త బయటకు రాలేదు. రంగరాజన్ తండ్రి పోలీస్ కంప్లైంట్‌తో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే వీరరాఘవరెడ్డి అనే వ్యక్తి రామసైన్యం స్థాపన పేరుతో తన దగ్గరకు వచ్చిన భక్తులను చేర్పించాలని బెదిరించాడు. అందుకు రంగరాజన్ ఒప్పుకోకపోవడంతో ఈదాడికి పాల్పడటం జరిగింది. ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు ఈ దాడి తీవ్రంగా ఖండించాయి. దాడికి పాల్పడిన వాళ్లను వదిలిపెట్టవద్దని డిమాండ్ చేస్తున్నాయి.

# ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి

**అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్**

**ప్రజానావ, హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

# హైకోర్టు తీర్పులనే గౌరవించరా

**విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం**

**ప్రజానావ, హైదరాబాద్:** డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకం విషయంలో విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఉత్తర్వులున్నా అమలు చేయకపోవడమేంటని ప్రశ్నించింది. కోర్టు ధిక్కరణగా భావించాల్సి వస్తుందని ప్రభుత్వ న్యాయవాదిని హెచ్చరించింది. ఈ కేసు విచారణకు హాజరై వివరణ ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్.. నియామక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. 1,382 మందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామని వివరించారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం
11 ఫిబ్రవరి 2025



# ఆలయ అర్చకులపై దాడి చేయడం దారుణం



**ప్రజానావ, హైదరాబాద్:** ఆలయ అర్చకులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ అన్నారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్‌పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు

- **ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి : కేటీఆర్**

ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని సోమవారం మొయినాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



## అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది : పవన్

**ప్రజానావ, అమరావతి:** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా-ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు?



- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ**
- **టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్**

**ప్రజానావ, హైదరాబాద్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బీఆర్ఎస్ మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8మంది ఎంపీలుంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. దేశంలో మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్

- **బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**
- **అప్పటివరకు మా పోరాటం ఆగదు: కవిత**



**ప్రజానావ, జగిత్యాల:** ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని..కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పోలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాల ను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

# ఎన్నికలకు ముందు కూతలు అధికారంలోకి రాగానే కోతలు


## అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్ : హరీష్ రావు



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూతలు.. ఎన్నికలయ్యాక కోతలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతల సర్కార్ అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రైతులకు రూ. 432 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 48 గంటల్లో క్లియర్ చేస్తామని ఉత్తమ్ చెప్పారని, ఉత్తమ్ కుమార్ మాటలు.. ఉత్తర కుమార ప్రగల్బాలేనని మండిపడ్డారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని దగా చేశారని తెలియజేశారు. పంటలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని బాధను వ్యక్తం చేశారు. రైతుల్ని ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు. సోనియా గాంధీతో లెటర్లు రాయించారని.. ఇప్పుడు హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. 11సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పోతున్నడు వస్తున్నడు కానీ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీలకు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాడులు లేవు, కేసులు లేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాత్రి ఎవరు వస్తరో.. ఎట్ల అరెస్టులు చేస్తరో తెలయని పరిస్థితి ఉందన్నారు. ఆర్ఎంపీలను పోలీసులను పెట్టి వేధిస్తున్నారని.. ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని.. కేసులు పెట్టి బతుకు దెరువు లేకుండా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డాయని హరీశ్‌రావు ఆరోపించారు. గీత కార్మికుల పొట్ట కొడుతున్నరు. అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, చివరకు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మొదటి హామీ మహాలక్ష్మి, చివరి హామీ పింఛన్లు దిక్కు లేదని.. రైతు రుణమాఫీ మీద ఏ ఊర్లకైనా పోదాం చర్చిద్దామన్నారు. ఇవ్వాల్సింది రూ.45వేల కోట్లు అని.. ఇస్తానన్నది 31 అని.. ఇచ్చినా అని చెబుతున్నది 21.. ఇచ్చింది రూ.15-రూ.16వేల కోట్లు మాత్రమేనన్నారు. రుణమాఫీ ఓ మోసమని.. రూ.15-16వేల కోట్లు ఎట్ల ఇచ్చిండంటే.. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రూ.8వేల కోట్లు, రుణమాఫీకి ఇచ్చిండని మండిపడ్డారు. రెండు నెలల పింఛన్ 2వేల కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి ఇచ్చిండని.. కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ చీరెలు వెయ్యి కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి మలిపిండన్నారు. కేసీఆర్ ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు బంద్ పెట్టిండని.. అందులో రెండు వేల కోట్లు.. పిల్లల ఫీజు రియింబర్స్ మెంట్ కూడా ఎగ్గొట్టిండు. రూ.2500 కోట్లు రుణమాఫీల కలిపిండని విమర్శించారు. ఇట్ల కోతలు కోసిండు రుణమాఫీలో కలిపిండంటూ హరీశ్‌రావు మండిపడ్డారు.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన


- **అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం**
- **రైతులు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు**
- **బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్**




**ప్రజానావ, నారాయణపేట:** తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్టాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# కుంభమేళాలో భారీగా భక్తుల తాకిడి

- కిలో మీటర్ల మేర నిలిచిన వాహనాలు
- సంగం రైల్వే స్టేషన్ మూసివేత



**ప్రయాగ్‌రాజ్:** కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. జనసమూహం ఎంతగా ఉందంటే నగరమంతా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం రైల్వే స్టేషన్ కూడా భారీ జనసమూహం కారణంగా మూసివేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా సందర్భంగా 8 స్టేషన్లలో రైల్వే పనులు క్రమపద్ధతిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికోసం రాష్ట్ర పరిపాలన, న్యాయమైన పరిపాలనతో సహకారం, సమన్వయంతో పని జరుగుతోంది. ఆదివారం ప్రయాగ్‌రాజ్ జంక్షన్ నుండి 330 రైళ్లు బయలుదేరాయని ఆయన చెప్పారు. ఎక్కడా సమస్య లేదు. ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తే, వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. మహా కుంభమేళాకు ఊహించని రీతిలో భారీగా భక్తులు తరలివస్తున్నారు. కనీసం కాలు తీసి కాలు వేయలేనంతగా భక్తులు వస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. దీంతో వారణాసి, కన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో ఊహించని విధంగా భక్తులు తరలి రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిపోయింది. ఇలా దాదాపు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులకు నరకం కనిపిస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాకుంభం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.



# ఎస్సీ వర్గీకరణతో నేతకానీలకు అన్యాయం

### నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం

**ప్రజానావ, ఏటూరు నాగారం:** రాష్ట్రంలో ఎస్సీ కుల వర్గీకరణ చేయడంతో నేతకానీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండలంలో తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్సీ నేతకాని సామాజిక వర్గం 1.33లక్షల జనాభా ఉందని పేర్కొనడం వాస్తవం కాదని, 40వేల జనాభా ఒక్క ములుగు జిల్లాలోనే ఉందన్నారు. బెల్లంపల్లి, చెన్నూరు, మందమర్రి, గోదావరిఖని, మంచిర్యాల, జగిత్యాల, భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం, కాగజ్ నగర్ వివిధ ప్రాంతాల్లో మొత్తం జనాభా 18 లక్షలు పైచిలుకే నేతకాని ప్రజలు ఉన్నారన్నారు. తమ సామాజిక వర్గాన్ని మూడవ కేటగిరీలో చేర్చడం వలన అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బక్కయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిగొండ కాంతారావు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు కుమ్మరి చంద్ర బాబు, రాష్ట్ర నాయకులు కొండగొల్లర్ల పోచయ్య, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు జాడి బోజరావు, బసారికరి నాగార్జున్, జిల్లా నాయకులు సునరికని శ్రీరాములు, జనగం శనేశ్వర్ రావు, కుమ్మరి వెంకటీ, కావిరి రాంబాబు, సోదరి వెంకటేష్, కుమ్మరి సంతోష్, జాడి నరేష్, బెడిక లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మరోమారు పడిపోయిన రూపాయి విలువ



### ట్రంప్ సుంకాల కొరడాతో మార్కెట్లో ఒడిదుడుకులు

**న్యూఢిల్లీ:** డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అ మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మార కం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు(77,860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77,396కు పడిపోయింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23,425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది. డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలను, వాటి కరెన్సీలను ప్రభావితం చేస్తోంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 44 పైసలు తగ్గి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 87.9400కి చేరుకుంది. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కారణంగా ఈ తగ్గుదల సంభవించిందని చెబుతున్నారు. రూపాయి పతనం తర్వాత, భారత స్టాక్ మార్కెట్‌లో కూడా పెద్ద క్షీణత కనిపిస్తోంది. ముఖ్యంగా మెటల్ సెగ్మెంట్ షేర్లు భారీ క్షీణతను చూస్తున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం వల్ల సామాన్యుడి జేబుపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి చేసుకున్న వస్తువుల ధర పెరుగుతుంది. దీని కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. డాలర్ ధర పెరిగితే వస్తువులను దిగుమతి చేసుకోవడానికి మరిన్ని రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. రూపాయి విలువ పతనం వల్ల పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు. రూపాయి బలహీనపడటం వల్ల మొబైల్ ఫోన్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగవచ్చు. దీనికి తోడు, దిగుమతి చేసుకున్న ముడి పదార్థాల ధర కారణంగా, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది, ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతుంది. విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు, విదేశాలకు ప్రయాణించే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు కూడా పెరుగుతాయి. రూపాయి విలువ పతనం కారణంగా, దిగుమతులపై ఆధారపడిన వ్యాపారాలకు సవాలు పెరుగుతుంది. ఎందుకంటే పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చు లాభాల మార్జిన్‌లపై ఒత్తిడి తెస్తుంది. విదేశీ కరెన్సీలో రుణాలు తీసుకునే కంపెనీలు అధిక తిరిగి చెల్లించే ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఎగుమతి చేసే వ్యాపారాలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, రత్నాలు, ఆభరణాలు వంటి రంగాలు విదేశాల నుండి డాలర్లలో చెల్లింపులను అందుకుంటాయి కాబట్టి కొంత ప్రయోజనం పొందవచ్చు.

# 14 ఎంపీటీసీ స్థానాల డ్రాఫ్ట్ పోలింగ్ ఓటర్ల జాబితా ప్రదర్శన



**ప్రజానావ, మంగపేట:** మంగపేట మండల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీడీఓ భద్రు నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీ టీసీ -2025 ఎలక్షన్లలో భాగంగా 14 ఎంపీటీసీ స్థానాల డ్రాఫ్ట్ పోలింగ్ ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మమత, ప్రజా పరిషత్ కార్యాలయం పర్యవేక్షకులు ఆలేటి సుదర్శన్, మండల నాయకులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా అన్నదానం

### 1389 రోజులుగా కొనసాగుతున్న కార్యక్రమం



**ప్రజానావ, వేములవాడ:** మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1389 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలు, అన్నార్తులకు అన్నదానంతో పాటు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అన్నదాతలుగా వివాహ వార్షికోత్సవం సందర్భంగా బొందిళ్ల నరేశ్ లక్ష్మి దంపతులు, తోట దేవరాజు బాలలక్ష్మి దంపతులు, మెటుపల్లి వాస్తవ్యులు నంబి రాజేంద్ర శర్మ అరుణ దంపతులు అన్నదానం చేశారు. వీరితోపాటు జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ అన్నదానం చేసిన వారిలో ఉన్నారు. పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను లేదా ట్రస్టు ఫోన్ నెం. 92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకుడు మధు మహేశ్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు తదితరులు పాల్గొన్నారు.



# పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

### సుమారుగా 30 షాపులు దగ్ధం..

### 20 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు ఆర్పించిన సిబ్బంది

**ప్రజానావ, హైదరాబాద్:** అగ్ని ప్రమాదాలతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి... 20 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు... అగ్ని ప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్థి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదము జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నూతన ఇసుక పాలసీతో గిరిజనుల సొసైటీలకు గండి కొడితే యుద్ధమే

### ఆదివాసీ ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ఆదినారాయణ



**ప్రజానావ, మంగపేట:** ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా సింగిల్ టెండర్ విధానాన్ని తీసుకొచ్చి షెడ్యూల్ ప్రాంతం లోని ఖనిజ సంపద సహజ సంపదను ఇసుక అక్రమంగా తరలించాలని చూస్తే ఆదివాసులుగా చూస్తూ ఊరుకోమని ఆదివాసీ ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ హెచ్చరించారు. మంగపేట మండల కేంద్రంలోని జైపాల్ సింగ్ ముండా సెంటర్ వద్ద ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా సింగిల్ టెండర్ విధానాన్ని తీసుకొచ్చి షెడ్యూల్ ప్రాంతంలోని ఖనిజ సంపద సహజ సంపదను ఇసుక అక్రమంగా తోలుతూ తరలించాలని చూస్తే ఆదివాసులుగా చూస్తూ ఊరుకోమని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల చ ట్టాలు 1/59 1/70 పెసా చట్టం గిరిజనుల చట్టాలకు విరు ద్ధంగా నూతన సౌండ్ పాలసీని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, అన్నేబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, జబ్బ నరేశ్, తోలేం నర్సింగరావు, కొమరం రవి పాల్గొన్నారు.

# సామాన్యులను శీఘ్రంగా దర్శనమయ్యేలా..

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు. దీంతో సామాన్య భక్తులకు ధర్మదర్శనంలో లోటుపాట్లు ఇబ్బందులు లేకుండా ఈవో వినోద్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా కృషి చేస్తున్న ఈవో కే. వినోద్ తీరుపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బందికి ఈవో పలు సూచనలు చేశారు.

### ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ రాజన్న ఆలయ ఈవో



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం
11 ఫిబ్రవరి 2025


# ప్రజావాణికి 121 దరఖాస్తులు



- అర్జీలు స్వీకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు

**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 121 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 50, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 12, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి ఆరు, వ్యవసాయ శాఖ, ఉపాధి కల్పనా శాఖలకు ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్లపల్లి, ముస్తాబాద్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయానికి మూడు, వైద్య కళాశాల, డీఆర్డీఓ, మిషన్ భగీరథ, ఎంపీడీవో కోనరావుపేట, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, ఈవో రాజరాజేశ్వర ఆలయం వేములవాడ, నీటి పారుదల, జిల్లా ఎస్పీ కార్యాలయం, వేములవాడ మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో గంభీరావుపేట, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట రిజిస్టర్ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీలను తొలగించండి.. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించండి

## హైడ్రా ప్రజావాణిలో 64 ఫిర్యాదులు

## వారంలోనే క్షేత్రస్థాయి తనిఖీలు చేపడుతామన్న కమిషనర్ రంగనాథ్





**ప్రజానావ, ఖైరతాబాద్:** రహదారులకు అడ్డంగా నిర్మించిన ప్రహరీలను తొలగించడంతో పాటు చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి, పార్కులను కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 64 ఫిర్యాదులు అందినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కొంతమంది కబ్జా చేస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తినట్లు చెప్పారు. ఫిర్యాదులపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి గూగుల్, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లను సరిపోల్చి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలపై హైడ్రా ప్రజావాణి కి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో పర్యటించి.. ఇరు పక్షాలను సమావేశ పరిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఎప్పుడు వస్తున్నదీ వివరించి, తగిన సమాచారంతో ఉండాలని సూచించారు.




# వీకెండ్ కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం

**ప్రజానావ, ఖైరతాబాద్:** హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం నోటీసులిచ్చి ఆదివారం కూల్చివేయడం ఏంటని, ఒక్కరోజులో పత్రాలు సమర్పించడం ఎలా సాధ్యమంటూ చివాట్లు పెట్టింది. తన ఆస్తులను అక్రమంగా కూల్చివేశారని హైకోర్టులో ఆదివారం హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ్ గ్రామానికి చెందిన సామ్‌రెడ్డి బాల్ రెడ్డి అనే వ్యక్తి పిటిషన్ పై విచారణ చేసిన జస్టిస్ కే.లక్ష్మణ్ సెలవు దినాల్లో కూల్చివేతలు చేపడితే కఠిన చర్యలు తప్పవంటూ హైడ్రాను తీవ్రంగా హెచ్చరించారు.

# అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం



**ప్రజానావ, మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గాందెర్ల సమ్మయ్య, సమ్మక్క దంపతుల ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తూ జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ. 2లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు వారీ కూలీ పనుల్లో భాగంగా వరి పంటలో కలుపు తీసే కూలీకి వెళ్లామని తెలిపారు. ఈ క్రమంలో 12 గంటల ప్రాంతంలో తమ ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోతున్నట్లు బంధువులు సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే ఇంటికి రాగా, అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియదన్నారు. ఇళ్లు కాలిపోవడంతో తమ కుటుంబం కట్టుబట్టలతో పాటు మహిళా సంఘం లోన్ కోసం కట్టాల్సిన రూ. 20 వేలు, దుస్తులు, బియ్యం, బీరువా, వంట సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు కన్నీరుమున్నీరయ్యారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నేతకాని యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# లష్కర్‌లో నిరాటంకంగా అభివృద్ధి



## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**ప్రజానావ, సికింద్రాబాద్:** గత పదేళ్ల కాలంలో సికింద్రాబాద్‌లో తాము ప్రారంభించి చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిరాటంకంగా కొనసాగిస్తామని, అందుకు ఎన్ని కష్టాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ డివిజన్ పరిధిలోని భవానీ నగర్‌లో రూ. 20 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతాఫలమండీ పరిధిలో అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ తో పాటు జీ.హెచ్.ఎం.సీ.,జలమండలి, రెవిన్యూ అధికారులు విద్యా సాగర్, స్వర్ణ లత, కౌశిక్, కుశాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు ఎస్టాబ్లిష్‌మెంట్ తలమానికం



## డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణీ

**ప్రజానావ, కరీంనగర్:** నగరపాలక సంస్థ కు ఎస్టాబ్లిష్ మెంట్ విభాగం చాలా ముఖ్యమైదని.. ఉద్యోగ, సిబ్బంది పారదర్శకంగా పని చేయాలని డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణీ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో సోమవారం ఎస్టాబ్లిష్ మెంట్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్, కమిషనర్ ఆదేశాల మేరకు సమావేశంలో ఎస్టాబ్లిష్ మెంట్ నిర్వాహణ, ఉద్యోగుల విధులు, జవాబుదారితనం, పారదర్శకత పై పలు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఎస్టాబ్లిష్ మెంట్ ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్టాబ్లిష్ మెంట్ విభాగం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుడే వీఐపీ

## పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునందన్



**ప్రజానావ, భూపాలపల్లి:** వినియోగదారుల మన్నన పొందేలా సేవలందించాలని, ప్రతి వినియోగదారుడిని వీఐపీగా పరిగణిస్తే ఏ సేవ అయినా ఆదరణ పొందుతుందని వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన చింతపల్లిలో హెచ్ పీ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ కొందరు వినియోగదారులకు ఇప్పటికీ ఫోన్ ద్వారా రీఫిల్ బుక్ చేసుకోవచ్చన్న విషయం తెలియక, ఏజెన్సీకి వచ్చి తీసుకెళ్లడం లేదా డెలివరీ బాయ్‌లపై ఆధార పడటం జరుగుతోందన్నారు. మిస్డ్ కాల్ చేసి కూడా రీఫిల్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు. అలాగే వాట్సప్ నంబర్ తో కూడా బుక్ చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు. సిలిండర్లను ఎవరు రవాణా చేస్తారు. రోజు ఎన్ని సరఫరా అవుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా సర్దార్ రణధీర్ సింగ్ రాణా నామినేషన్



**ప్రజానావ, కరీంనగర్:** దళిత బహుజన మైనార్టీ సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకగా శాసన మండలిలో వినిపించడం కోసమే పట్టభద్రుల ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసినట్లు సర్దార్ రణధీర్ సింగ్ రాణా అన్నారు. ప్రస్తుతం సర్దార్ రణధీర్ సింగ్ రాణా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరియు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో పట్టబద్ధుల ఎమ్మెల్సీగా నామినేషన్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకులాల్లో పేదలు వివక్షకు గురవుతున్నారని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వారి స్థితిగతులు మారడం లేదన్నారు. ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు.

## నామినేషన్ వేసిన బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి



**ప్రజానావ, కరీంనగర్:** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. అనంతరం కరీంనగర్‌లోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయని విమర్శించారు. ఆ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు.

# 42శాతం రిజర్వేషన్ జీఓ ఇవ్వాలి



**ప్రజానావ, గోవిందరావుపేట:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి దాన్ని నిజం చేస్తూ జీఓ తేవాలని బీసీ సంఘం జిల్లా నాయకులు నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధికార ప్రతినిధి మురహరి భిక్షపతి కోరారు. వచ్చే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్‌ను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వం చట్టసభలు, నామినేటెడ్ పోస్టుల్లో నాయీ బ్రాహ్మణులకు తగిన ప్రాతి నిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



## నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి
- కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు



**ప్రజానావ, కరీంనగర్:** ఉమ్మడి మెదక్– నిజామాబాద్– అదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బీజేపీ నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటీ పరిష్కరించలేదని విమర్శించారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

## కులగణన సర్వే చేసి బీసీలకు అన్యాయం చేస్తారా?

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏన్నం ప్రకాశ్**



**ప్రజానావ, కరీంనగర్:** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గీతా భవన్ లో ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాశ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉందని, సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి చూపించారన్నారు. హిందూ బీసీ, ముస్లిం బీసీలనీ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కొత్త పదాన్ని సృష్టించారని విమర్శించారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రీ సర్వే చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముదిరాజులు రాణించాలి

**మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు**

**మత్స్య పారిశ్రామిక సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**




**ప్రజానావ, చిగురుమామిడి:** ముదిరాజులు రాజకీయ,ఆర్థిక,సామాజిక సేవా రంగాలతోపాటు విద్య రంగాల్లో రాణించాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ జక్కుల బాబు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 2025వ నూతన సంవత్సర క్యాలెండర్ ను జక్కుల బాబు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు మాట్లాడుతూ మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం డైరెక్టర్ గా ఎన్నికైన జక్కుల బాబుతో పాటు ఉమెన్ ఫిషరీస్ జిల్లా చైర్మన్ ఎన్నికైన పోలు స్వప్న శ్రీనివాస్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పెసరి రాజేశం,మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నిల్ల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కాశబోయిన నరసయ్య, వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షుడు జెట్టి తిరుపతి, గందె చిరంజీవి, గందె సంతోష్, గూళ్ళ బాలయ్య, గట్టు శ్రీనివాస్,ఎండ్రా నారాయణ, పొగాకుల రమేశ్, బరిగెల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో మహా శివరాత్రి వేడుకలు

- 25 నుంచి 27 వరకు జాతర నిర్వహణ
- ఆధ్యాత్మిక శోభతో వైభవంగా నిర్వహించాలి
- భక్తుల నుంచి ఫిర్యాదులు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల పై ఎస్పీతో సమీక్ష



**ప్రజానావ, సిరిసిల్ల:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి జాతర వేడుకలు విజయవంతం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో, ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్, సీసీ టీవీల ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మహా శివరాత్రి జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

### 857 బస్సులు..


జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య దృష్టిలో ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏర్పాటు చేయాలని సూచించారు. వివిధ డిపోల నుంచి మొత్తం 857 బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. 20 లక్షల లీటర్ల నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. 500 మంది పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. ఎనిమిది అగ్నిమాపక వాహనాలు, ఇప్పటికే 260 సీసీ కెమెరాలు ఉండగా మరో 180 కెమెరాలు అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. 24 మంది గజ ఈత గాళ్లు సేవలు అందిస్తారని అధికారులు వివరించారు. 3 లక్షల లడ్డులు, ప్రసాదం సిద్ధంగా పెట్టనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. జాతర సందర్భంగా గుడి చెరువు ప్రాంతంలో భక్తులకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు.

### చలివేంద్రాలు.. చలువ పందిళ్లు

జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, ముఖ్య అతిథులకు వసతి సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ల వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్, జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖీల్ మహాజన్ మాట్లాడుతూ గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, తాగునీటి సరఫరా ఉండాలని అన్నారు. తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పీ మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతో కేసీఆర్ లోపాయికార ఒప్పందం

- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**ప్రజానావ, కరీంనగర్:** పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో కేసీఆర్ లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి కాంగ్రెస్ నుంచి సత్తా ఉన్న నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టగా భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు అండగా నిలుస్తోందని తెలిపారు. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ రూపాయి కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగు జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పట్టభద్రుల విద్యావ్యవస్థను మార్పు చేస్తున్నామని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలైట్లను ప్రోత్సహిస్తుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. మతతత్వ బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ గా అందిస్తానని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి తనకు రోల్ మోడల్ అని.. ఆయన స్ఫూర్తితో పని చేస్తానని తెలిపారు. సింగరేణి లో మైనింగ్, ఆదిలాబాద్ లో గిరిజన యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖతో పాటు ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వదేశీ మేళా 5కే రన్



**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుంచి 16వ తారీకు వరకు నిర్వహించ తలపెట్టిన స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం సోమవారం నిర్వహించిన 5కే రన్ విజయవంతమైంది. ఈ ర్యాలీ ఎస్ఆర్ఆర్ కాలేజ్, కోర్టు సర్కిల్, ఐబీ చౌరస్తా, గీతాభవన్, ప్రతిమ మల్టీప్లెక్స్, కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పీటీసీ ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ సుంకరి వక్తలుగా హాజరు కాగా, సీనియర్ వైద్యులు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కిషన్‌జి, స్వదేశీ మేళా బాధ్యులు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సీఏ ముక్క హరీశ్ బాబు, మాధవరావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం టార్గెట్ పూర్తిచేయాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**ప్రజానావ, కరీంనగర్:** ఆస్తి పన్నుల వంద శాతం టార్గెట్ ను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సోమవారం నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఇంటి పన్నుల వసూల్ల ప్రకియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. పలు ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లతో స్వయంగా అసెస్మెంట్లు ప్రకారం పన్నుల వివరాలను పరిశీలించి.. ఆస్తి పన్నుల వసూలు ప్రక్రియ పై వార్డు ఆఫీసర్లు, సపోర్టింగ్ ఉద్యోగులకు సలహాలతో కూడిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులను వార్డు ఆపీసర్లకు చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.






# దివ్యాంగ క్రికెటర్లను ప్రోత్సహిస్తాం

- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు
- ఉప్పల్ స్టేడియంలో ఇంటర్ జోనల్ టీ20 టోర్నీ ప్రారంభం
- టీమిండియా క్రికెటర్ తిలక్‌వర్మతో కలిసి ప్రారంభించిన జగన్‌మోహన్ రావు

**ప్రజానావ, హైదరాబాద్ స్పోర్ట్స్:** దివ్యాంగుల ఇంటర్ జోనల్ టీ20 టోర్నమెంట్‌ను టీమిండియా క్రికెటర్ తిలక్ వర్మతో కలిసి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు ప్రారంభించారు. సోమవారం ఉప్పల్ స్టేడియంలో ప్రారంభమైన ఈ టోర్నీలో మొత్తం ఐదు జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ హెచ్‌సీఏ తరఫున దివ్యాంగ క్రికెటర్లను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. తాము మిగిలిన వారిలానే క్రికెట్ ఆడగలమని నిరూపించడానికి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగ క్రికెటర్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. దివ్యాంగ క్రికెటర్ల కోసం కూడా ఐపీఎల్ తరహాలో ఒక లీగ్‌ను నిర్వహించే ఆలోచన చేయాలని డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏసీహెచ్ అధ్యక్షుడు సురేందర్ అగర్వాల్, హెచ్‌సీఏ మాజీ కార్యదర్శి జాన్ మనోజ్, మాజీ ఉపాధ్యక్షుడు మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.






## అప్పుడు హార్దిక్.. ఇప్పుడు బుమ్రా

# ఫిట్‌నెస్‌పై బీసీసీఐ వెయిటింగ్!

**న్యూఢిల్లీ:** మరో తొమ్మిది రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రకటించిన స్క్వాడ్‌లో మార్పులు చేసుకొనేందుకు అధికారికంగా ఇంకా మూడు రోజుల గడువు మాత్రమే ఉంది. ఇప్పటికీ భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో ఓ అంచనాకు బీసీసీఐ రాలేకపోయింది. జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న అతడికి మరిన్ని స్కానింగ్‌లు అవసరమని కెప్టెన్ రోహిత్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోవైపు బీసీసీఐ మాత్రం ఎలాంటి అప్‌డేట్ ఇవ్వడం లేదు. వైద్యబృందం మాత్రం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపింది. తాజాగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్ కథనం ప్రకారం.. బుమ్రా ఎన్‌సీఏలో ఉంటూ అప్పుడప్పుడు బౌలింగ్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు పేర్కొంది. "బుమ్రా మరో రెండు రోజులు ఎన్‌సీఏలోనే ఉంటాడు. ఇప్పటికే జిమ్ చేస్తున్నాడు. అప్పుడప్పుడు కొద్దిగా బౌలింగ్ వేస్తున్నాడు. అయితే, గతంలో హార్దిక్ పాండ్య విషయంలో వ్యవహరించినట్లుగానే ఇప్పుడూ బీసీసీఐ వేచి చూస్తోంది. ఏ ఒక్కశాతం అవకాశం ఉన్నా వదులుకొనేందుకు ఇష్టపడటం లేదు. గత వన్డే వరల్డ్ కప్ ముందు రెండు వారాల వరకూ హార్దిక్ ఫిట్‌నెస్ సాధిస్తాడని ఎదురుచూసింది. చివరకు ప్రసిధ్ కృష్ణను ఎంపిక చేసింది. అలానే బుమ్రా విషయంలో గడువు ముగిసినా సరే.. రీప్లేస్‌మెంట్‌పై తర్వాత ఓ నిర్ణయానికి రానుంది. ఇప్పటికే ట్రావెల్ రిజర్వ్‌లో పేసర్ హర్షిత్ రాణా ఉన్నాడు. లేకపోతే బుమ్రా ప్లేస్‌లో వరుణ్ చక్రవర్తిని తీసుకొనే ఛాన్స్ లేకపోలేదు" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

## మొన్న పీసీబీపై.. ఇప్పుడు బీసీసీఐపై



**కటక్:** ఇంగ్లండ్‌తో రెండో వన్డేకి కటక్‌లోని బారాబాటి స్టేడియం వేదిక. భారత ఇన్నింగ్స్ సమయంలో దాదాపు 20 నిమిషాలపాటు ఫ్లడ్‌లైట్లు ఆగిపోయాయి. దీంతో మ్యాచ్‌ను నిలిపేయాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో మైదానాల నిర్వహణ విషయంలో బీసీసీఐపై తీవ్ర అసహనం వ్యక్తవుతోంది. దీనికి కారణం.. ఇటీవలే పాక్ బోర్డుపై సోషల్ మీడియాలో విమర్శలు చేశారు. రెండు రోజుల కిందట గడాఫీ వేదికగా పాకిస్థాన్ – న్యూజిలాండ్ మ్యాచ్ సమయంలో రచిన్ రవీంద్రకు తీవ్రగాయమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పాకిస్థాన్ బోర్డుపై ఘాటైన విమర్శలతో భారత ఫ్యాన్స్ కొందరు కామెంట్లు చేశారు. ఇప్పుడు కటక్‌లో ఫ్లడ్‌లైట్లు విఫలం కావడంపై అక్కడి అభిమానులు బీసీసీఐని విమర్శిస్తున్నారు.



## అవయవ దానం థీమ్‌తో మూడో వన్డే.. జైషా పోస్ట్ వైరల్

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ వేదికగా బుధవారం భారత్–ఇంగ్లండ్‌ల మధ్య మూడో వన్డే మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జై షా కీలక ప్రకటన చేశారు. ఈ మ్యాచ్ నేపథ్యంలో తాము అవయవదానాన్ని ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం 'అవయవ దానం చేయండి.. ప్రాణాలను కాపాడండి' అనే థీమ్‌తో ముందుకువస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అయితే ఈ ప్రచార కార్యక్రమాన్ని బీసీసీఐ చేపడుతోందా? ఐసీసీ నిర్వహిస్తోందా అనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. "ప్రజలకు స్ఫూర్తినిచ్చి వారిని ఏకం చేసే శక్తి క్రీడలకు ఉంది. కాబట్టి దీనిద్వారా అవయవ దానం విషయంలో ముందడుగు వేయాలని.. ప్రజలను చైతన్య పరచాలని అనుకుంటున్నాము. ప్రపంచంలో ఇతరులకు ఇచ్చే గొప్ప బహుమతి వారికి జీవితాన్ని ఇవ్వడం మాత్రమే" అని జైషా పేర్కొన్నారు. మనం తీసుకునే ఒక నిర్ణయం ఎన్నో ప్రాణాలు కాపాడగలదని.. దీనికోసం అందరం కలిసి ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ ఇప్పటికే కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. తొలి రెండు వన్డేల్లో నెగ్గిన టీమ్‌ఇండియా 2–0తో సిరీస్‌ను దక్కించుకుంది. ఆఖరిదైన మూడో వన్డే అహ్మదాబాద్ వేదికగా ఫిబ్రవరి 12న జరగనుంది.



## స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా

# అతడే బెటర్ : రైనా


**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టీ20ల్లో నాణ్యమైన ప్రదర్శన చేసిన వరుణ్ చక్రవర్తికి వన్డేల్లోనూ అవకాశం దక్కింది. కటక్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. ఇప్పటికే స్పెషలిస్ట్ స్పిన్నర్ కేటగిరీ లో కుల్‌దీప్ యాదవ్ ఉండనే ఉన్నాడు. అతడిని తొలి మ్యాచ్‌లో ఆడించిన మేనేజ్‌మెంట్.. రెండో వన్డేకు విశ్రాంతి ఇచ్చింది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలోనూ వరుణ్‌ను తీసుకుంటుందనే చర్చ మొదలైంది. అయితే, భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా మాత్రం కుల్‌దీప్ యాదవ్ వైపే మొగ్గు చూపాడు. దానికి కారణమేంటో కూడా విశ్లేషించాడు. "వరుణ్ చక్రవర్తి టీ20లకు సరిగ్గా సరిపోయే బౌలర్. అతడిని ఎక్కువగా పొట్టి ఫార్మాట్‌కే వినియోగించుకోవాలి. కుల్‌దీప్ యాదవ్ విభిన్నమైన బౌలర్. మందకొడి పిచ్‌ల పై వికెట్లు తీయగల సత్తా ఉన్నోడు. పెద్ద టోర్నీల్లో అద్భుతమైన ప్రదర్శన చేయడం అతడి ప్రత్యేకత. ఇప్పటికీ నాకు ఓ విషయం గుర్తుంది. 2019 వన్డే ప్రపంచకప్‌లో పాక్ బ్యాటర్ బాబర్ అజామ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. అతడి చేతిలో ఏదో అద్భుత నైపుణ్యం దాగిఉంది. అందుకే, ఎంతో అనుభవం కలిగిన క్రికెటర్‌ను ఐసీసీ టోర్నీలో పక్కన పెట్టొద్దు" అని రైనా వెల్లడించాడు. రెండో వన్డేలో వరుణ్ 10 ఓవర్ల స్పెల్‌లో 54 పరుగులు ఇచ్చి ఓ వికెట్ పడగొట్టాడు.

## గిల్‌పై కెవిన్ పీటర్సన్ ప్రశంసలు

**న్యూఢిల్లీ:** వరుసగా రెండో మ్యాచ్‌లోనూ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈక్రమంలో గిల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ ప్రశంసల వర్షం కురిపించాడు. "భారీ టోర్నీకి ముందు జరుగుతున్న వన్డే సిరీస్‌లో బెస్ట్ ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడం తేలికైన విషయం కాదు. క్రీజ్‌లో కుదురుకోవడానికి టైమ్ కావాలి. కానీ, గిల్ చాలా మెరుగైన ఆటతీరును ప్రదర్శించాడు. నిశ్శబ్దంగా బంతిని గమనిస్తూ ఉండటం వల్ల అదనపు సమయం అతడికి లభించినట్లైంది. బ్యాక్ ఫుట్ మీద పంచ్ షాట్లు అద్భుతంగా ఆడేస్తున్నాడు" అని కెవిన్ తెలిపాడు.




# ఎంసీసీలో ద్రవిడ్, పాంటింగ్ వంటి అనుభవజ్ఞుల అవసరం ఉంది : గావస్కర్



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌కు నిబంధనలు తయారుచేసే ఎంసీసీ (మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్)లో అనుభవజ్ఞులు కొరవడ్డారని మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. తాజాగా కటక్‌లో భారత్–ఇంగ్లాండ్ మధ్య జరిగిన రెండో వన్డే సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఎంసీసీ కొన్ని సందర్భాల్లో నిబంధనలు ఎందుకు మారుస్తుందో అర్థంకాదన్నారు. "క్రికెట్ చట్టాలను ఎంసీసీ మారుస్తుంది. అంతా దాని చేతిలో ఉంది. అదొక ప్రైవేటు క్లబ్. అంతర్జాతీయ క్రికెట్‌కు సంబంధించిన నిబంధనలు అదే తయారు చేస్తుంది. అక్కడ కచ్చితంగా అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అనుభవం ఉన్నవారు ఉండాలని అభిప్రాయపడతాను. కొందరు మాజీ కెప్టెన్లు అక్కడుండాలి. గ్రేమ్ స్మిత్, రాహుల్ ద్రవిడ్ వంటి మాజీ కోచ్‌లు వంటి వారి అవసరం అక్కడుంది. పాంటింగ్ ఉండనే ఉన్నాడు. వీరంతా కమిటీలో ఉండాల్సిన వారు. ప్రస్తుతం కమిటీలోని వారికి అంతర్జాతీయ అనుభం ఉందని నేను అనుకోవడంలేదు. అంపైరింగ్‌లో అనుభవం కావాలంటే.. సైమన్ టౌఫెల్ ఉన్నాడు. ఏ నిబంధన మార్చాలన్నా దానికో నేపథ్యం ఉండాలి. గతంలో రెండు బౌన్సర్లు.. రోజుకు 90 ఓవర్లు ఇలా మార్చిన ప్రతిదానిలో ఏదో ఒక కారణం ఉంది. కానీ, క్యాచ్ సమయంలో నాన్ స్ట్రైకర్ తర్వాత బంతికి స్ట్రైకింగ్ రాకుండా అడ్డుకోవడంలో ఏ కారణం ఉందో తెలియదు" అని వ్యాఖ్యానించారు. 2022 మార్చి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో బ్యాటర్ బంతిని గాల్లోకి లేపిన సమయంలో.. క్యాచ్ అందుకొనే లోగా.. నాన్‌స్ట్రైకర్ సగం పిచ్ దాటితే.. తర్వాతి బంతిని అతడే ఎదుర్కొనేవాడు. కానీ, ఆ ఏడాది సదరు నిబంధనను తొలగించారు. దీంతో ఔటైన బ్యాటర్ స్థానంలో వచ్చిన వారే తర్వాతి బంతిని ఎదుర్కోవాల్సి ఉంది. నిన్నటి మ్యాచ్‌లో లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో రోహిత్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికే శ్రేయస్ ముందుకు వచ్చినా.. కొత్తగా క్రీజులోకి వచ్చిన అక్షర్ తర్వాతి బంతిని ఎదుర్కొన్నాడు. ఈ సందర్భంగా గావస్కర్ ఈ కామెంట్లు చేశారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ విజృంభించి 119 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపించాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌కు ఆ జట్టు వస్తే..

# డబుల్ డేంజరస్ : రవిశాస్త్రి




**న్యూఢిల్లీ:** ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా పాకిస్థాన్ ఈసారి ఆతిథ్య హోదాలో బరిలోకి దిగనుంది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 23న ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూసే దాయాదుల పోరు జరగనుంది. అయితే, ఆ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరగనున్న సంగతి తెలిసిందే. టీమ్‌ఇండియా అన్ని మ్యాచ్‌లను ఇక్కడే ఆడనుంది. ఇక పాక్ మిగతా మ్యాచులను తమ దేశంలోనే ఆడనుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌ను తక్కువగా అంచనా వేయొద్దని భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి, ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ హెచ్చరించారు. "యువ ఆటగాడు సయీమ్ ఆయుబ్ పాక్ జట్టులో లేడు. అతడు నాణ్యమైన క్రికెటర్. అయినప్పటికీ.. పాక్‌ను తక్కువగా అంచనా వేయొద్దు. లోతైన బ్యాటింగ్ లైనప్ వారికి ఉంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో గత కొద్ది నెలలుగా బాగా ఆడుతున్నారు. దక్షిణాఫ్రికాలోనూ మెరుగైన ప్రదర్శన చేశారు. ఇక స్వదేశంలో ఆ జట్టును ఆపడం చాలా కష్టం. ఎవరైనా సరే హోంగ్రౌండ్స్‌లో డేంజరస్‌గా ఉంటారు. పాకిస్థాన్ కనుక సెమీస్‌కు చేరుకుంటే.. ఆ జట్టు డబుల్ డేంజరస్‌గా మారుతుంది" అని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

### రికీ పాంటింగ్ కూడా..

"రవిశాస్త్రి వ్యాఖ్యలతో నేనూ అంగీకరిస్తున్నా. సయీబ్ ఆయుబ్ లేడు. అతడు లేనిలోటు పాక్‌కు ఉంటుంది. కానీ, బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ సంచలనాలు చేయగల సమర్థులు పాక్ సొంతం. వారి ఫాస్ట్ బౌలింగ్‌ను గమనిస్తే అర్థమవుతుంది. షహీన్‌షా అఫ్రిది, నసీమ్ షా ప్రమాదకరంగా మారారు. ఇటీవల సిరీసుల్లో వారి ప్రదర్శన బాగుంది. ఎంతటి బ్యాటింగ్ లైనప్‌కైనా ఇబ్బందులు సృష్టించగలరు. బ్యాటింగ్ విషయానికొస్తే.. బాబర్ అజామ్, రిజ్వాన్ మరోసారి కీలకం కానున్నారు. వారిద్దరూ రాణిస్తే మాత్రం పాక్ ప్రమాదకరమే. స్వదేశంలో ఆడుతుండటం ప్రయోజనమే కానీ.. మరో రకంగా ఒత్తిడితో కూడుకున్నదే. సొంత ప్రేక్షకుల మధ్య ఆడితే మద్దతు బాగుంటుంది. తమదైన రోజున పెద్ద జట్లనూ ఓడించగల సత్తా పాక్‌కు ఉంది" అని పాంటింగ్ వెల్లడించాడు.

## సంగీతానికి హద్దులుండవు : ఎన్టీఆర్

ఎన్టీఆర్ 'దేవర'లో 'చుట్టమల్లే' పాట ఎంత వైరలైందో తెలిసిందే. తాజాగా ఈ పాటను బ్రిటిష్ పాప్ సింగర్ ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ షీరన్ పాడారు. దీనికి సంబంధించిన వీడియో క్షణాల్లో వైరల్‌గా మారింది. దీనిపై ఎన్టీఆర్ స్పందించారు. తాజాగా బెంగుళూర్‌లో ఎడ్వర్డ్ క్రిస్టోఫ ర్ షీరన్ తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ ఈవెంట్‌లో దేవర సినిమాలోని చుట్టమల్లే సాంగ్ పాడి ఆడియన్స్‌లో జోష్ నింపారు. బ్రిటిష్ సింగర్ నోట తెలుగు పాట రావడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఎన్టీఆర్ స్పందిస్తూ.. "సంగీతానికి హద్దులు ఉండవు. మీరు ఈ విషయాన్ని మరోసారి నిరూపించారు. మీ గొం తులో చుట్టమల్లే పాట వినడం ని జంగా ప్రత్యేకం" అంటూ ఆ పాప్ సింగర్‌కు ధన్యవా దాలు తెలిపారు



# నిద్రలేచిన పైరసీ భూతం..

### ఫేక్ అకౌంట్లు.. ఫ్యాన్ వార్‌లు..




పైరసీ.. సినీ పరిశ్రమకు పట్టిన చీడపురుగు. వందల, వేల మంది కష్టాన్ని మింగేస్తూ.. కోట్ల రూపాయల వ్యాపారానికి నష్టం కలిగించే దుర్మార్గపు చర్య. 'ధూమపానం.. మద్యపానం ఆరోగ్యానికి హానికరం' అంటూ సినిమా ప్రదర్శన ముందు ఎలా ప్రకటన వస్తుందో 'పైరసీని ప్రోత్సహించకండి' అంటూ ఒకప్పుడు హీరోల సంభాషణ వినిపించేది. సినిమా విడుదలకు ముందే ప్రచార కార్యక్రమాల్లోనూ ప్రస్తావించేవారు. సినీ పరిశ్రమ వర్గాలు, పోలీసులు దీనిపై ఉక్కుపాదం మోపడంతో చాలా వరకూ తగ్గింది. కరోనా తర్వాత ఓటీటీల రాకతో పైరసీ అనే మాట పెద్దగా వినిపించలేదు. అందుకు కారణం సినిమా విడుదలైన తర్వాత నెలకో, రెండు నెలలకో ఓటీటీలోకి వస్తుండటం, స్మార్ట్‌ఫోన్, డేటా వినియోగం మరింత అందుబాటులో రావడంతో పైరసీ చూసే వాళ్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది.

### మొన్న 'గేమ్ చేంజర్'.. ఇప్పుడు 'తండేల్'

నివురు గప్పిన నిప్పులా ఉన్న పైరసీ భూతం మళ్లీ జడలు విప్పింది. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో దిల్‌రాజు నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అదే సమయంలో అత్యుత్తమ నాణ్యత కలిగిన హెడ్‌డీ ప్రింట్ ఆన్‌లైన్‌లోకి వచ్చేసింది. దీంతో చిత్ర బృందంతో పాటు, మెగా అభిమానులు సైతం షాకయ్యారు. దీనికి తోడు, ఓ లోకల్ ఛానల్‌లో పైరసీ కాపీని ప్రసారం చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. చిత్ర బృందం, మెగా అభిమానులు రంగంలోకి దిగి, సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయా లింక్‌లను తొలగించారు. అయినా కూడా సామాజిక మాధ్యమాల్లో కొత్త అకౌంట్‌లు క్రియేట్ చేసి, సినిమాలోని కీలక సన్నివేశాలను పలువురు నెటిజన్లు పంచుకోవడం గమనార్హం.

### ఏకంగా ఆర్టీసీ బస్సులో..

నాగచైతన్య కథానాయకుడిగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తండేల్'. సాయిపల్లవి కథానాయిక. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఈ మూవీని ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో ప్రదర్శించడం కలకలం రేపింది. దీనిపై చిత్ర నిర్మాత బన్ని వాసు తీవ్రంగా స్పందించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకూ సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లో, సామాజిక మాధ్యమాల్లో కనపడుతూ వచ్చిన పైరసీ ప్రింట్‌లు ఇప్పుడు లోకల్ ఛానళ్లు, ప్రజారవాణాలో ప్రదర్శితమవడాన్ని తీవ్రంగానే పరిగణించాలి.






### ప్రేక్షకులకు స్వీయ నియంత్రణ ఏది?

ఒకప్పుడు థియేటర్‌కు వెళ్లిన ప్రేక్షకుడు టైటిల్ కార్డ్ నుంచి ఎండ్ కార్డు వరకూ సినిమాను ఆస్వాదించేవాడు. సెల్‌ఫోన్ రాకతో చాలా మందిలో ఓ కొత్త జాడ్యం మొదలైంది. సినిమా మొదలవడమే ఆలస్యం ఫోన్ తీసి, ఫొటోలు తీయడం, వీడియోలు రికార్డు చేసి స్టేటస్ పెట్టడం, స్నేహితులకు పంపడానికే అన్నట్లు కొందరు థియేటర్‌కు వెళ్తున్నారు. థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న సినిమాను రికార్డు చేయకూడదన్న కనీస స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నారు. పైగా సినిమాను ఆస్వాదించేవారికీ ఇది ఇబ్బంది కలిగించే విషయం. ఇంకొందరు సామాజిక మాధ్యమాల్లో ఆ కీలక సన్నివేశాలను పోస్ట్ చేస్తున్నారు. దీనివల్ల థియేటర్ తొలిసారి చూసినప్పుడు కలిగే అనుభూతిని సగటు ప్రేక్షకుడు కోల్పోతున్నాడు. చదువుకున్న వాళ్ల ప్రవర్తనే ఇలా ఉంటే, ఇక ఆకతాయిల సంగతి మరి చెప్పాల్సిన పనిలేదు.

### ఫేక్ అకౌంట్లు.. ఫ్యాన్ వార్‌లు..

ఒకరకంగా పైరసీకి మరో కారణం ఫ్యాన్‌వార్స్. హీరోను అభిమానించడంలో తప్పులేదు. కానీ, ఎదుటి హీరోని హేళన చేయడం, మీమ్స్ రూపంలో కించ పరిచేలా పోస్టులు పెట్టడం, అసభ్య పదజాలం వాడటం గత కొంత కాలంగా సామాజిక మాధ్యమాల్లో శ్రుతిమించిపోతోంది. సినిమాపై తమ అభిప్రాయాన్ని పంచుకోవడంలో తప్పులేదు కానీ, తమకు నచ్చని హీరో సినిమా విడుదలైతే, మొదటి రోజే నెగెటివ్ టాక్ వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టడం, హ్యాష్‌ట్యాగ్స్‌తో ట్రెండ్ చేయడం పరిపాటిగా మారింది. ఇప్పుడు పూర్తి సినిమాలనే సోషల్‌మీడియాల్లో పెట్టి కొందరు రాక్షసానందం పొందుతున్నారు. తమ ప్రత్యర్థి హీరో సినిమాకు నెగెటివ్ ప్రచారం చేస్తున్నామనుకుంటున్నారు కానీ, తమ అభిమాన హీరో కూడా అదే చిత్ర పరిశ్రమలో ఉన్నాడన్న విషయాన్ని మాత్రం గ్రహించలేకపోతున్నారు. 'ఇప్పుడు మా హీరో సినిమాకు చెడు ప్రచారం చేస్తున్నారు కాబట్టి, రాబోయే మీ హీరో చిత్రాన్ని ఏం చేస్తామో చూడండి' అన్నట్లు మరొక హీరో అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఇక్కడ హీరోలు ముఖ్యం కాదు.. సినిమా ఇండస్ట్రీ ముఖ్యం. కొన్ని వేల మందికి ఉపాధి కల్పించే రంగం. దానిపై ప్రభావం పడుతుందన్న విషయాన్ని మాత్రం గుర్తించడం లేదు. నెమ్మదిగా పడగవిప్పుతున్న పైరసీ భూతాన్ని ఆదిలోనే అణచకపోతే, భవిష్యత్‌లో రాబోయే సినిమాలకు శరాఘాతమే.

## పవన్‌కల్యాణ్ 'తీన్ మార్' రీ రిలీజ్.. నిర్మాత ఏమన్నారంటే!




పవన్ కల్యాణ్ అభిమానులకు ప్రత్యేకమైన సినిమా 'తీన్‌మార్'. అందులోని పాటలు, డైలాగులు ఇప్పటికీ సోషల్ మీడియా రీల్స్‌లో సందడి చేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పవన్ అభిమానులు ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయాలని కోరుతూ ఎప్పటినుంచో పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ వాలెంటైన్స్ డే నాడు 'తీన్ మార్'ను విడుదల చేయాలని కోరుతున్నారు. తాజాగా ఈ సినిమాపై నిర్మాత బండ్ల గణేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ హీరోగా జయంత్ పరంజీ దర్శకత్వంలో రూపొందిన ప్రేమకథా చిత్రం 'తీన్ మార్'. హిందీ సినిమా 'లవ్ ఆజ్ కల్'కు రీమేక్‌గా తెరకెక్కింది. 2011లో విడుదలైన ఈ సినిమాలో త్రివిక్రమ్ మాటలు, మణిశర్మ పాటలు యూత్‌ను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలోని ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన అభిమాని "లైవ్ డబ్బింగ్ ఎందుకు చెప్పారు? థియేటర్‌లో అసలు డైలాగులు వినిపించలేదు" అని రాసుకొచ్చారు. ఆ పోస్ట్‌కు బండ్ల గణేశ్ స్పందిస్తూ.. "కొత్తగా డబ్బింగ్ చెప్పి, మళ్లీ మిక్సింగ్ చేసి ఆ తర్వాత రిలీజ్ చేస్తాను" అని సమాధానమిచ్చారు. దీంతో ఈ సినిమా త్వరలోనే రీ రిలీజ్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. వాలెంటైన్స్ డే నాడు చేయాలంటూ కామెంట్స్ పెడుతున్నారు.

## ప్లీజ్.. ఇలాంటి రూమర్స్ స్ప్రెడ్ చేయకండి..

### రకుల్ ప్రీత్ సింగ్

'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన రకుల్ ప్రీత్ సింగ్ అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తన అందం, నటనతో ప్రేక్షకుల్లో ఎంతో పాపులారిటీ తెచ్చుకుంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన అంద చందాలతో వావ్ అనిపిస్తుంది. ఈ క్రమంలో ఈ భామ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ తన మ్యారేజ్ టైంలో ఇచ్చిన డ్యాన్స్ పర్ఫామెన్స్ పై వచ్చిన ట్రోల్స్, ఫాల్స్ న్యూస్ పై స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. "జనాలు ఎందుకు ఈ విషయాన్ని వదలడం లేదో నాకు అర్థం కావడం లేదు. ముందు నేను ఈ డ్యాన్స్ ప్రోగ్రామ్ చేయడానికి ఒకటికి మూడింతలు రెమ్యునరేషన్ తీసుకున్నానన్నారు. తర్వాత ఐటీ దాడి జరిగిందని ప్రచారం చేశారు. నాకు చాలా కోపాన్ని తెప్పిస్తోంది. ఈ రూమర్స్‌తో మా నాన్న చాలా బాధపడుతున్నారు. ఒక్కరు కూడా నిజ నిజాలు పరిశీలించడం లేదు కదా, కనీసం నన్ను అడగడం లేదు. నేను మీడియాతో చాలా ఓపెన్‌గా ఉంటాను. నా జీవితానికి సంబంధించిన ప్రతి విషయాన్ని వారితో పంచుకుంటాను. మీకు నా గురించి ఏమైనా సందేహాలు ఉంటే నన్ను అడగండి. కానీ ఇలాంటి మాటలు మాత్రం పుట్టించొద్దు" అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రకుల్ చేసిన ఎమోషనల్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక దీనిపై ఆమె ఫ్యాన్స్ మీరు ఎవరికీ సమాధానం చెప్పాల్సిన పనిలేదు, మీరెంటో మాకు తెలుసు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.






## 'లైలా' బాయ్‌కాట్ ట్రెండ్

### - స్పందించిన నిర్మాత సాహు

**హైదరాబాద్:** విశ్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్ నారాయణ్ తెరకెక్కించిన చిత్రం 'లైలా'. ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం నిర్వహిం చిన ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ వేడుకలో.. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ విశేషాలు చెబుతూ 150 మేకల్లో చివరకు 11 మిగిలాయని నటుడు పృథ్వీరాజ్ చెప్పడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. సినిమాని బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైంది. ఈ నేపథ్యంలో తాజాగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విశ్వక్, నిర్మాత సాహు గారపాటి వివరణ ఇచ్చారు. "సోషల్ మీడియాలో 'లైలా' బాయ్‌కాట్ ట్రెండ్ చూసి షాకయ్యాం. ఆ వ్యక్తి మాట్లాడే సమయంలో నేను, హీరో అక్కడ లేం. చిరంజీవిని లోపలికి తీసుకొచ్చేందుకు వెళ్లాం. అది మాకు తెలియకుండా జరిగింది. ఏది ఏమైనా సినిమా ఒకరిద్దరిది కాదు.. వేల మంది కష్టపడి పనిచేస్తేనే అవుట్‌పుట్ వస్తుంది. ఇది వేరే కోణంలో ప్రచారం అవడం వల్ల సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికీ ఇబ్బందే. సినిమాని సినిమాలాగా చూడాలనేది మా విజ్ఞప్తి" అని సాహు కోరారు.

## జీవితంలో ఏదేదో అనుకుంటాం.. కానీ

"జీవితంలో మనం అనుకునే సిద్ధాంతా లు, ఊహలు ఏవీ వాస్తవాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవా ళ్లం అను కుంటాం. సందర్భం వచ్చినపు డు జీవితం మన మెడలు వంచి పాఠాలు నేర్పుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో తాజాగా పోస్టు చేశారు. భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో జరిపిన ప్రాణాంతక దాడి నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళన లు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతా యి" అన్నారు. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజున కరీనా "మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు" అని సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యానించారు. "ఏమి జరిగిందో మాకే ఇప్పటికీ పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగా నాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫ ర్లకు సవినయంగా మనవి చేస్తున్నా" అని ఆమె అప్పట్లో రాసుకొచ్చారు.



Printed, Published and Owned by **Adula Thirupathi**, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**